
# థర్డ్ డిగ్రీ తర్వాత



ఇన్స్పెక్టర్ రాజేష్ దేవేంద్ర ఫ్లాట్ వద్దకు వచ్చేసరికి డిఎస్పీ గౌతమ్ అక్కడికి వచ్చి రెండు గంటలు దాటిందని తెలిసింది.

"మీరు వచ్చారేమిటి సార్? దిస్ కేస్ ఈజ్ ఓవర్. దేవేంద్రే హంతకుడని దాదాపు తేలిపోయింది. అసూయకొద్దీ భార్య ప్రియుడిని చంపడంలో ఆశ్చర్యమేముంది, పైగా దేవేంద్రలాంటి తాగుబోతు..."

గౌతమ్ చిరునవ్వు నవ్వాడు. "కాకతాళీయంగా ఈ కేసు గురించి విన్నాను. దేవేంద్రను చూశాను. హంతకుడు కాదేమోననిపించింది. క్రాస్ చెక్ చేసుకుందామని ఇక్కడికి వచ్చా. సాక్ష్యాలన్నీ పక్కాగా ఉన్నాయి కదూ! రేపు కోర్టులో కేసు వీగిపోకూడదు సుమా!"

"అఫ్‌కోర్స్! సార్! నేను చాలా జాగ్రత్తగా ఇన్వెస్టిగేట్ చేశాను. హతుడు చలపతి ఓ సినిమా రచయిత. దేవేంద్రకు, అతని భార్య లలితకు ఓ బార్లో

పరిచయమయ్యాడు. ఇంటికి వస్తూపోతూ ఉండేవాడు. దేవేంద్ర తాగుబోతు కాబట్టి లలితకు అతనిపై విసుగుపుట్టి చలపతి మీద ప్రేమ పుట్టిందేమో. భార్యాభర్తల మధ్య చలపతి గురించి వాగ్వివాదాలు జరుగుతూండేవి. చివరికి లలిత విసిగిపోయి నిన్న 'నేనింక నీతో కలిసి జీవించలేను, వెళ్లిపోతున్నాను' అంటూ ఉత్తరం రాసిపెట్టి వెళ్లిపోయి ఊళ్లో ఓ హోటల్లో ఉంది. ఆ ఉత్తరం టేబుల్ మీద దొరికింది..."

"దాన్ని దేవేంద్ర చూసినట్టు ఖచ్చితంగా తెలుసా?"

"చూసే ఉంటాడు, సార్! అందుకే రాత్రి 12 గంటలకు చలపతిని తన ఫ్లాట్‌కు రప్పించి కాల్చి చంపేశాడు. చంపేసి ఫ్లాట్ వెనకాల వైపున్న మెట్లమీద నుండి కిందకు దిగి పారిపోబోయాడు. తుపాకీ చప్పుడు విని ఇంటిపక్కవాళ్లందరూ పోలీసులను పిలవడంతో ఆ మెట్లకిందే దొరికిపోయాడు."

"కానీ, తుపాకీ మీద అతని వేలి ముద్రలు లేవుటగా!"

"సార్! ఈ రోజుల్లో చిన్నపిల్లలకు కూడా తెలుసు, వేలిముద్రలు తుడిచేయాలని."

"మరి అంత జాగ్రత్తపడినవాడు మెట్లకింద పావుగంటదాకా, అంటే ఇరుగుపొరుగువాళ్లు వచ్చి పట్టుకునేదాకా ఎందుకుంటాడు?"

"చిత్తుగా తాగేసి ఉన్నవాడికి రీజనింగ్ ఏముంటుంది సార్? అవడానికి పెద్ద డ్రస్ డిజైనర్

**ఎమ్బీయస్ ప్రసాద్**

కంపెనీ ఎగ్జిక్యూటివే. కానీ తాగినప్పుడు ఏం చేయాలో, ఏం చేయకూడదో ఎలా తెలుస్తుంది? అసూయ, కోపం తోడుగా తాగుడు ఇవన్నీ కలిసే అతన్ని హత్యకు ప్రేరేపించాయి."

"కోర్టు అలా అనుకోదు, రాజేష్! దేవేంద్ర తన మొదటి భార్య స్నేహ, పిల్లవాణ్ణి వదిలేసి అప్పటి తన సెక్రటరీ లలితను కట్టుకున్నాడు. కొంతకాలానికి ఆమె చలపతితో సాన్నిహిత్యం పెంచుకుందనే అనుమానంతో స్నేహితుణ్ణి ఇంటికి పిలిచి చంపేశాడు. ఇలాంటివాడిపై జడ్జికి సింపతీ ఉంటుందా? తప్పకుండా ఉరిశిక్ష పడుతుంది."


"దానికి మనమేం చేస్తాం సార్? పోనీ ఇంకెవరినైనా అనుమానిద్దామన్నా లలిత ఒక్కతే ఉంది. ఆమె తన ప్రియుణ్ణి ఎందుకు చంపుతుంది? పైగా భర్తను వదిలేశాక? ఎలిబీ కూడా ఉంది. రాత్రి హోటల్లో రూములో ఉంది. ఆ విషయం తనకు తెలుసంటూ హోటల్ యజమాని చెబుతున్నాడు."

"ఆయనెవరు? కస్టమర్లందర్నీ కనిపెట్టి చూడటమేనా ఆయన పని?"

"రఘునాథరెడ్డి అని, బాగా డబ్బున్నవాడు. లలితతో ఫ్రెండ్‌షిప్ కూడా ఉన్నట్టుంది. నా అనుమానం ఆ రాత్రి వాళ్లిద్దరూ కలిసే గడిపి ఉంటారు. రఘునాథరెడ్డిలాంటి డబ్బున్నవాడితో, యూ నో... ఆయన చైన్ ఆఫ్ హోటల్స్ ప్రారంభించబోతున్నాట్ట అంత ఏంబిషన్ ఫెలోతో ఎఫైర్ ఉండే లలితకు చలపతిలాంటి వాడితో సంబంధం ఏముంటుంది. దేవేంద్ర అనవసరంగా తొందరపడి చంపేశాడు కానీ!"


**శ్రీ శ్రీ శ్రీ తలుపులమ్మ అమ్మవారి దేవస్థానం**

**లోవ గ్రామం – తుని మండలం, తూ.గో. జిల్లా**



శ్రీ తలుపులమ్మ అమ్మవార్ని తలంచిన వెంటనే భక్తుల తలంపులు తీర్చు సత్యంగల తల్లిగా, కోరిన వరాలిచ్చే కొంగుబంగారమై సిరి –సంపదలు, అష్టఐశ్వర్యములు ప్రసాదించే ఇష్టదేవతగా స్త్రీలకు ఐదవతనాన్ని, సంతాన –సౌభాగ్యమును కలుగచేయుచూ భక్తులకు ఆయురారోగ్యములు, ఐశ్వర్యములను కురిపించే దేవతామూర్తిగా భక్తులు శ్రీ తలుపులమ్మ తల్లిని భక్తిశ్రద్ధలతో పూజించి సేవించెదరు.

**నిత్య పూజా రుసుములు**

1) విశిష్ఠ దర్శనము రూ. 25/–
2) ఉయ్యాల సేవ రూ. 15/–
3) కుంకుమ పూజ (స్పెషల్) రూ. 58/–
4) కుంకుమ పూజ (ఆర్డినరి) రూ. 25/–

**శాశ్వత పూజలు**

1) శ్రీ అమ్మవారి శాశ్వత అష్టోత్తర కుంకుమార్చన (సం॥లో ఉభయదాత కోరిన ఒక రోజు మాత్రమే) రూ. 250/–
2) శ్రీ అమ్మవారి జాతర మహోత్సవములలో ఒకరోజు ఉచిత ప్రసాదం వినియోగం రూ. 500/–
3) శ్రీ అమ్మవారి జాతర మహోత్సవములలో ఒక రోజు గరగల సంబరము జరిపించుట – రూ. 1000/–
4) శ్రీ అమ్మవారి శాశ్వత సహస్ర నామార్చన (కుంకుమ పూజ ప్రతి ఆదివారం)– రూ. 5000/–

**భక్తులందరూ శ్రీ, అమ్మవారి శాశ్వత పూజ పథకములందు చేరి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరు**

రూటు: తుని ఆర్టీసి బస్‌స్టాండ్ నుండి లోవకు ప్రతిరోజు దేవస్థానం వారి బస్సు సౌకర్యం కలదు.



కె.వి. రమణమూర్తి
సహాయ కమిషనర్ & కార్యనిర్వాహణాధికారి

రాజేష్ భుజం తట్టాడు గౌతమ్.

"తొందరపడి నువ్వు ఓ నిర్ణయానికి వచ్చేయకు, మై డియర్ యంగ్‌మాన్! నా సర్వీసులో చాలా కేసులు చూశాను. నేరస్థుల వద్దనుంచి సమాచారం రాబట్టేందుకు మన పోలీసులం వెళ్ళగలిగేది థర్డ్ డిగ్రీ వరకే. కానీ నాకు తెలిసిన సైకాలజిస్టు ఒకాయన ఉన్నాడు. త్రినేత్రరావని. ఆయన ఇంకా ముందుకు వెళ్లి మైండ్ వెతుకుతాడు. అక్కడ మన అవకాశం, అవసరం, ఆయుధంవంటి పోలీసు పరిభాష పనికిరాదు. ఆయన తన పద్ధతిని ఫోర్త్‌డిగ్రీ అంటాడు."

"ఈ కేసులో ఆయన్ని పిలిపిద్దామనుకుంటున్నారా?"

"అనుకోవడం, పిలిపించడం జరిగాయి. అదిగో ఆ రూములో ఆయన దేవేంద్రను స్టడీ చేస్తున్నాడు. గతం అంతా తవ్వి తీస్తున్నాడు. అదిగో, మాటల్లోనే వచ్చారు. డాక్టర్! ఇతను రాజేష్ అని ... ఇన్‌స్పెక్టర్. ఈ కేసు డీల్ చేస్తున్నాడు."

దేవేంద్రను రిమాండ్‌కి తిరిగి పంపించి వేసి ముగ్గురూ బెడ్‌రూమ్‌లోకి ప్రవేశించారు. వాళ్లని చూడగానే లలిత చేయి పట్టుకుని కూర్చున్న రఘునాథరెడ్డి ఒక్కసారిగా విరుచుకుపడ్డాడు. "వాటీజ్ దిస్! మమ్మల్ని ఇలా ఎంతసేపు కూర్చోబెడతారు?" అంటూ.

డాక్టర్ త్రినేత్రరావు శాంతంగా "మన్నించాలి. పాతకాలం వాణ్ణి. అడిగినదే అడిగి దేవేంద్రను లక్ష ప్రశ్నలు వేయడంతో లేటయింది. కానీ అదీ మీ మంచికేలెండి. నాకు కొన్ని విషయాలు అర్థమయ్యాయి. నాకు తోచినది చెప్తాను, వినండి!" అంటూ మొదలుపెట్టాడు.

"మేం మనుషులను చూసి, వారి గతం తెలుసుకుని వాళ్లు ఏ రకం వాళ్లో నిర్ధారించుకుంటాం. ఉదాహరణకి మీరూ, లలితగారూ ఒకలాటి వాళ్లు. కలర్‌ఫుల్ డ్రస్ వేసుకోవడంలో, డాషింగ్‌గా ఉండటంలో. అలాగే ఈ ఇంటిని, ఇలా డాబుగా అలంకరించినది కూడా లలిత గారే అని ఖచ్చితంగా చెప్పగలను. ఇది దేవేంద్ర టేస్టుకి సరిపడేది కాదు. అలాగే అతను చెప్పినదాన్నిబట్టి చూస్తే చలపతి కూడా దేవేంద్ర టైపే."

"ఇంతకీ దేవేంద్ర ఏమంటాడు? చంపానని ఒప్పుకుంటాడా, లేదా?" అని అడిగింది లలిత విసుగ్గా.

"అతను చెప్పినది తర్వాత చెప్తాను. ముందు మీరీ సంగతి చెప్పండి. దేవేంద్ర మీ టైపులా లేడు కదా, అతనిలో ఏం చూసి మీరు వరించారు?"

"నేను అతని సెక్రటరీగా ఉండేదాన్ని. అప్పట్లో అతని పద్ధతి చూసి త్వరలోనే దేశంలోకల్లా పెద్ద డ్రస్




డిజైనర్‌గా అవుతాడని అందరం అనుకునేవాళ్లం. మేం ఇద్దరం పనిచేసే పటేల్ కంపెనీలో అతను పార్టనర్ అవుతాడని అనుకున్నాం కూడా."

"కానీ అతను పటేల్ కంపెనీ వదిలివేసిన తర్వాత కూడా మీరు అతనితోబాటు వచ్చేయడమే కాక, అతన్ని పెళ్లాడారు కూడా.""

"అవును, అతను స్వంతంగా బిజినెస్ పెట్టి పైకొస్తాడనుకున్నా."

"అతను పైకి వస్తాడనే పెళ్లాడానంటారు?"

"దాంట్లో ఏమైనా తప్పుందా?" అంది లలిత పరుషంగా.

"అబ్బే, తప్పేం లేదు గానీ మీరనుకున్నట్టు పైకి రాకపోతే...?"

"అదేగా జరిగింది. ఏదో ఒకటి చేస్తాడనుకున్నాను గానీ బొత్తిగా ఇలా తాగి, ఎందుకూ కొరగాకుండా పోతాడని అనుకోలేదు!" అంది లలిత రోషంగా.

"అందుకనే అతని దారిని అతన్ని వదిలేసి, మీ దారి మీరు చూసుకుంటానని ఉత్తరం రాసిపెట్టి వెళ్లారు!" అన్నాడు త్రినేత్రరావు రెచ్చగొడుతున్నట్టు.

రఘునాథరెడ్డి కలగజేసుకున్నాడు. "మీరు అన్యాయంగా మాట్లాడుతున్నారు. అదొక్కటే గాదు, దేవేంద్ర సౌమ్యుడిలా కనబడవచ్చు. కానీ అతను అనుమానంతో భార్యను వేధించాడు. నాతో చెప్పుకుని బాధపడేది. ఎప్పుడు భరించలేకపోతే అప్పుడు వెంటనే వచ్చేయమని నేను చెప్పాను. ఆ రోజు మధ్యాహ్నం వాళ్లిద్దరూ చలపతి గురించి పోట్లాడుకున్నారు. లలిత ఉత్తరం రాసిపెట్టి మా హోటల్‌కి వచ్చేసింది. పోలీసులు పిలిచేదాకా మేం రానేలేదు!"

"ఇంత మంచి ఫ్రెండు ఉండగా, చలపతి గురించి మీ ఆయనతో అంతలా పోట్లాడడం సబబా లలితగారూ?" అనునయంగా అడిగాడు త్రినేత్రరావు.

లలిత రోషంగా కళ్లెత్తి చూసింది. "చలపతా? వాడో పప్పుసుద్ద. వాడి గురించి నేను వెంపర్లాడటమేమిటి? అదంతా దేవేంద్ర ఊహ. ఆ చలపతిగాడి దృష్టిలో నేనొక పనికిమాలినదాన్ని, వాడికే కాదు, దేవేంద్రకు కూడా భార్యగా తగనని వాడి ఉద్దేశ్యం. వాడో పెద్ద రచయిత! హాలీవుడ్‌కి రాసేటంత ఫోజు! వరసగా రెండు సినిమాలు ఫ్లాప్ అయ్యేసరికి చప్పబడ్డాడు. వాడంటే ఎప్పుడూ పడదు నాకు!" అని అరిచింది.

"మరి ఇప్పుడింక ఏం చేస్తారు లలితగారూ?" త్రినేత్రరావు అడిగాడు కాస్సేపటికి.

"అది మీ కనవసరం!"

రఘునాథరెడ్డి కలగజేసుకుని మాట్లాడాడు. "దీనిలో దాచవలసినదేముంది, మై డియర్! డాక్టర్! మేం ఇద్దరం త్వరలో పెళ్లి చేసుకోబోతున్నాం!" అన్నాడు గ్రాండ్‌గా.

"మంచిదే. కానీ ఓ విషయం చెబుతున్నాను. మీరేదో చైన్ ఆఫ్ హోటల్స్ పెడుతున్నారుట కదా, అదేదో త్వరగా పెట్టండి. లేకపోతే లలితగారు డిజప్పాయింట్ అవుతారు. ఆవిడ డిజప్పాయింట్ అయితే కష్టం. ఇప్పటికే ఓసారి అయింది. దాని పర్యవసానం దారుణంగా ఉంది. అందుచేత ఎందుకైనా మంచిదని ముందుగానే హెచ్చ..."

"వాట్ నాన్సెన్స్ యూ ఆర్ టాకింగ్, డాక్టర్! పెద్దవారని ఊరుకున్నకొద్దీ...." రఘునాథరెడ్డి కోపంగా డాక్టర్ మీదకు రాబోయాడు.

"కూల్ డౌన్, మై డియర్, మీ రొక్కసారి దేవేంద్ర చెప్పినదేమిటో చూడండి. నా అసిస్టెంటు క్లుప్తంగా రాసుకున్నాడు. ఇదిగో కాగితం, చదివాక తర్వాత మాట్లాడండి!" అన్నాడు డాక్టరు కాగితం అందిస్తూ. రఘునాథరెడ్డి చదవసాగాడు.

ప్రశ్న : నువ్వెప్పుడైనా ఎవరినైనా చంపుదామనుకున్నావా?

దేవేంద్ర జవాబు : ఆఁ, మా అబ్బాయిని చంపుదామని చాలాసార్లు అనుకున్నాను. ఉయ్యాలలో పడుకుని నిద్రపోతూండగా దిండు పెట్టి నొక్కి చంపేస్తే వదిలిపోతుందని అనుకున్నాను.

"ఎందుకు?"

"వాడి వల్లనే నా భార్య నాకు దూరమయింది. నన్ను పట్టించుకోవడం మానేసింది. అప్పటివరకూ నేనంటే ఎంతో ఇదిగా ఉండేది. వాడు పుట్టాక ఎప్పుడు చూసినా వాడి కబుర్లే. వాడి అడ్డు తొలగించుకోవాలనుకున్నాను."

"మరి చంపావా?"

"లేదు, అంతకంటే నా భార్యనే వదిలేస్తే మంచిదనిపించింది. వదిలేసి లలితను పెళ్లాడాను. ఏం చేస్తాను? నాకు ఆశ్రయం ఎక్కడ దొరికితే అక్కడికే

పరుగెడతాను. లలిత చేతుల్లో నాకు విశ్రాంతి దొరికింది. ఆమె నన్ను విడిచిపోదనే నమ్మకం చిక్కింది."

"ఏం, అందరూ నిన్ను విడిచి పోతూంటారా?"

"ఆc, మా అమ్మ కూడా నన్ను విడిచిపెట్టి పోయిందిగా! నాన్న పోయాక ఆయన వ్యవహారాలు చూసే లాయర్‌తో స్నేహం చేసింది. పెళ్లాడింది. ముందులో ఇద్దరూ బాగానే చూసేవారు. తర్వాత, తర్వాతే నా సవతి తండ్రి కుట్ర పన్నాడు."

"ఏం చేశాడు?"

"నెమ్మదిగా మా అమ్మనూ, నన్నూ వేరు చేశాడు. ఇంట్లో కంటే నేను బోర్డింగు స్కూల్లో ఉంటే మంచిదని అమ్మకు నూరిపోశాడు. అమ్మ నా నుండి దూరమైపోయింది. ఇద్దరూ కలిసి వేరే ఊళ్లో స్కూల్లో పడేశారు నన్ను."

"స్కూలు నుండి బయటకు వచ్చాక...?"

"వచ్చే లోపునే అమ్మ పోయిందిగా. నన్ను స్కూల్లో వేసిన నెల్లాళ్లకే అమ్మా, అతనూ విమానప్రమాదంలో పోయారు. నా నుండి అమ్మను దూరంగా, వేరే లోకానికి తీసుకుపోయాడు ఆ సవతి తండ్రి. వాడంటే నాకిష్టం లేదు."

"అయినా బాగా చదువుకుని పై కొచ్చావు, పెద్ద కంపెనీ జనరల్ మేనేజర్ అయ్యావు."

"అయ్యాను. నా కింద ఏభైమంది పనిచేసేవారు. అయినా ఏం లాభం? నా భార్యతో విడిపోయి, లలితను కట్టుకున్నాక పటేల్ నన్ను పిలిచాడు ఓ రోజు. నాకు ముందే తెలుసు, నేను కోరుకున్నదేదీ నాకు దక్కదని. నా ఉద్యోగాన్ని ఎత్తుకుపోవడానికి ఎవరో వచ్చి ఉంటారని. అలాగే అయింది. వెంకటేట. ఎవణ్ణో తీసుకువచ్చి పరిచయం చేశాడు. నాకు అసిస్టెంటుట. ముందలాగే అంటారు. ఆ తర్వాత వాడు నా ఉద్యోగాన్ని కాజేస్తాడు."

"మరి ఏం చేశావు?"

"ఏం చేస్తాను? రిజైన్ చేసి బయటపడ్డాను."

"నీ కొడుకు, నీ మొదటి భార్య స్నేహను కాజేస్తే చలపతి నీ రెండో భార్య లలితను కాజేసినట్టున్నాడు కదూ..."

"అవునవును. రచయితనంటూ పరిచయమయ్యాడు. మా ఇద్దరి అభిరుచులూ ఒకటే అనిపించింది. నీలాగే పప్పుసుద్ద అనేది లలిత. కానీ వాళ్లిద్దరి మధ్య ఎంతో చనువు పెరిగింది. దాంతో నాకూ, లలితకు మధ్య గొడవలు. నాకు కావాలసినది ఎత్తుకుపోవడానికి ఎవడో ఒకడు దాపురిస్తాడు!"

"చలపతి నీకు ఫ్రెండేగా! అడగలేకపోయావా?"

"అడిగా. తనకి లలిత అంటే ఇష్టం లేదన్నాడు. పైగా లలితకు నేనంటే కూడా ఇష్టం లేదంటాడు. నా దగ్గర ఉన్నదయిపోయాక తన్ని తగిలేస్తుంది చూడు అంటూ హెచ్చరిక ఒకటి. మా సవతి తండ్రి కూడా ఇదే స్టైల్లో మాట్లాడేవాడు."

"చలపతిని విడిచిపెట్టనని లలిత అంటే నువ్వేం చేశావు?"

"ఏం చేస్తాను? ఇల్లొదిలి వచ్చేశాను. ఈ పోలీసులు వాళ్లు చూపిస్తున్న లలిత ఉత్తరం నేను చూడనేలేదు. నేను వెళ్లిపోయాక రాసిందో, ఏమో. మధ్యాహ్నం నుండి బార్ తర్వాత బార్ తిరుగుతూ, తాగుతూ గడిపాను. రాత్రి ఒక బార్‌లో చలపతి కలిశాడు. నా గురించే వెతుకుతున్నానన్నాడు."

"ఎందుకట?"

"ఎందుకైతే నాకేం, పొమ్మన్నాను. పోలేదు. నా హితైషిట. ఒక యూస్‌లెస్ ఆడదానికోసం నీ జీవితం పాడుచేసుకోకు అంటూ నీతిబోధలొకటి. మళ్లీ ఎప్పటి సోదే. లలిత ఆశాపరురాలు, నాకు తగదు అంటూ. పొమ్మన్నాను. తర్వాత అనుమానం వచ్చింది. నా కిలాగ చెప్పి నా ఫ్లాట్ కెళ్లి లలితతో కులుకుతాడా అని."

"ఏం చేశావ్?"

"ఫ్లాట్‌కి వెళ్లాను. మెట్ల దారిని వెళదామని అక్కడే నక్కి ఉన్నాను. అంతలోనే కేకలు, పోలీసులు, ఇంటిపక్కవాళ్లు. బాగా తాగి ఉన్నానేమో, ఏం జరిగిందో తెలియదు. చలపతిని చంపినట్టయితే గుర్తు లేదు. అసలు పోలీసులు తీసుకొచ్చేదాకా నేను నా ఫ్లాట్‌కే రాలేదు."

రిపోర్టు చదవడం పూర్తి చేసిన రఘునాథరెడ్డి కళ్లెత్తి త్రినేత్రరావు కేసి చూశాడు. "ఇదంతా ఎందుకు చదివించినట్టు? దీనిలో దేవేంద్ర నిరపరాధి అని ఎక్కడా లేదే!" అన్నాడు మొహం చిట్లించి.

"మీరు పేటర్న్ చూడండి, మిస్టర్! దేవేంద్ర జీవితంలో మాటిమాటికీ జరిగినదొక్కటే! ఎవరో ఒకరు తనకు కావలసినవాళ్లను ఎత్తుకుపోవడం. అప్పుడు అతను రియాక్ట్ అయిన తీరు ఒక్కటే! అక్కణ్ణుంచి పారిపోవడం. అడ్డొచ్చిన వాళ్లని చంపడం కాదు. ఈ కేసులోనూ అది జరిగింది."

"చలపతి విషయంలో వేరేలా జరిగిందేమో!"

"మీకు అర్థం కావటంలేదా? పైకొస్తాడనుకుని లలిత అతని వెంటబడింది. అతను ఆమెను నిరాశపరిచాడు. తర్వాత చలపతి సినిమా రచయితగా పైకొస్తాడనుకుని వెంటబడింది. కానీ అతనికి ఆమెపట్ల గౌరవం లేదు, తిరస్కరించాడు. అందుకే దేవేంద్రతో అలా మాట్లాడాడు. తిరస్కరించినవాడొకడు, నిరాశపరిచనవాడొకడు. ఒకడు చచ్చిపోయాడు, మరొకడు ఉరికంబంపై చావడానికి సిద్ధంగా ఉన్నాడు. మీరు కూడా ఒకవేళ నిరాశపరుస్తారేమోనని మీ చేత ఇదంతా చదివించాను!" డాక్టర్ వివరించాడు.

రఘునాథరెడ్డికి చెమటలు పట్టాయి. "గౌతమ్ గారూ! నేను ఇంతకు ముందు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ఒకటి రెండు విషయాలు వదిలేశాను. జరిగినదేమిటంటే, లలిత మధ్యాహ్నం హోటల్‌కి వచ్చింది కానీ రాత్రి నా కారు తీసుకుని సినిమాకెళ్లింది. ఎట్‌లీస్ట్, నా కలా చెప్పింది. చలపతి చచ్చిపోవడంతో తను అనవసరంగా ఇరుక్కుంటానని, పోలీసులు తనను వేధించకుండా కాస్త మార్చి చెప్పమంది. సరేనన్నాను..."

"ఒరేయ్... రెడ్డీ!" లలిత కీచుమని అరవడంతో అందరూ అటువైపు చూశారు. ఇద్దరు కానిస్టేబుల్స్ పరుగెత్తుకువెళ్లి ఆమెను పట్టుకున్నారు.

"ఎస్! ఇప్పుడు నాకు తట్టింది. ఈ హత్య వల్ల అందరికంటే లాభించేది లలితకే. తిరస్కరించిన వాడికి చావు, నిరాశపరిచిన భర్తకు ఉరికంబం. తనకు మాత్రం చెయిన్ ఆఫ్ హోటల్స్. కానీ డాక్టర్! ఫిజికల్‌గా సాక్ష్యాలు ఏవీ దొరకలేదే!" అన్నాడు రాజేష్ ఎక్సైట్ అయిపోతూ.

"అవి రాబట్టడం మీ పోలీసుల పని. దానికి థర్డ్ డిగ్రీ ఉపయోగిస్తారో, సెకండ్ డిగ్రీ ఉపయోగిస్తారో నాకు తెలీదు. నా ఫోర్త్ డిగ్రీ పనిచేసిందో, లేదో అది చెప్పు చాలు!" అన్నాడు త్రినేత్రరావు గర్వంగా నవ్వుతూ.

■

